క్లుప్తంగా

గవర్నర్‌ను కలిసిన 'కొమ్మెర'



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న వెంకట్‌రెడ్డి

గజ్వేల్: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన టీటీడీ లోకల్ అడ్వయిజరీ కమిటీ ఉపాధ్యక్షుడు కొమ్మెర వెంకట్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడమే గాకుండా ప్రత్యేక పూజలకు ఆహ్వానించారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని గవర్నర్ ఆకాంక్షించినట్లు వెంకట్‌రెడ్డి తెలిపారు.

ముదిరాజ్ సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న రాజు

సిద్దిపేటకమాన్: పట్టణంలోని 32వ వార్డులో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణ పనులను ఆదివారం కౌన్సిలర్ బందారం రాజు-శ్రీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజులకు సంఘం సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్ ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని ఆర్య వైశ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కాసం నవీన్ పాల్గొని నూతన ఆంగ్ల సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తడక లింగమూర్తి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నీల శివకుమార్, గౌరవ అధ్యక్షుడు మంచాల కొండయ్య, మహిళా అధ్యక్షురాలు పులిగిల్ల నీరజ, ప్రతినిధులు భాగ్యలక్ష్మి, మాధవి, సంపత్ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్‌ను ఆదివారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్ కుమారుడు మరణించడంతో వెంకట్‌ను ఆయన పరామర్శించి ఓదార్చాడు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఓం ప్రకాశ్, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు కరుణాకర్, సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు ఉమేశ్, జిల్లా ఇన్‌చార్జ్ వెంకటేశ్, జిల్లా కోశాధికారి రూమాలబాబు తదితరులు ఉన్నారు.

మలేషియాలో అన్నమయ్య సంకీర్తనా స్వరార్చన



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

సిద్దిపేట: మలేషియాలోని కౌలాలంపూర్‌లో వెలిసిన బుత్‌కేవ్స్‌లో గతేడాది డిసెంబర్ 27, 28న మలేషియా తెలుగు సంఘం గిబాంగ్ శాఖ ఆధ్వర్యంలో సంగీత స్వరనీరాజనం కార్యక్రమం నిర్వహించారు. బుత్‌కేవ్స్‌లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంగీత గాయకుడు, సిద్దిపేట జెడ్పీహెచ్ఎస్ సైన్స్ ఉపాధ్యాయుడు శేషబట్టర్ శ్యాంసుందర్ తమ సంగీతంతో భక్తులను అలరించారు. ఈ సందర్భంగా మలేషియా తెలుగు సంఘం గిబాంగ్ శాఖ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు వంగీపురం రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటికి సర్వం సిద్ధం

- పెద్ద ఎత్తున భక్తులు రానుండడంతో ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
- పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



దుబ్బాకటౌన్: ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన దుబ్బాక బాలాజీ ఆలయం

దుబ్బాకటౌన్: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన దుబ్బాక బాలాజీ ఆలయం ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధమైంది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వరస్వామిని ఉత్తరద్వారం దర్శనం చేసుకోవడం శుభప్రదం. దీంతో స్వామివారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సుమారుగా 50వేలకుపైగా భక్తులు ఆలయానికి వచ్చే అవకాశం ఉండడంతో క్యూలైన్లతో పాటు, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఆలయన్ని సర్వంగా సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని ఏర్పాట్లను పరిశీలించి, ఆలయ బాధ్యులతో ఏర్పాట్లపై చర్చించారు.

కొండపాక(గజ్వేల్): మండలంలోని సిర్సనగండ్ల, కొండపాక, కుకునూరుపల్లి, మేదినీపూర్, దుద్దెడ గ్రామాల్లోని ఆలయాలు ఉత్తర వైకుంఠ ద్వార దర్శనం కోసం ముస్తాబైయ్యాయి. కొండపాకలోని ఆనంద నిలయంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, సిర్సనగండ్లలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం, కుకునూరుపల్లిలో రామాలయం, మేదినీపూర్, దుద్దెడ గ్రామాల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి ప్రజలు ఉత్తర వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభమవుతాయని అర్చకులు తెలిపారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని వైష్ణవ ఆలయాలను ఆలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. ముక్కోటి ఏకాదశికి సిద్దిపేట పట్టణంలోని మోహినిపూర వెంకటేశ్వర ఆలయం, పాత వెంకటేశ్వర ఆలయాలు సిద్ధమయ్యాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద మున్సిపల్, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు.పట్టణంలోని మోహినిపూర వేంకటేశ్వరస్వామి వారికి మంత్రి హరీశ్‌రావు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని బంగారు కిరీటాన్ని స్వామివారికి అందజేయనున్నట్లు ఆలయ ఈవో విశ్వనాథశర్మ తెలిపారు. ఉత్తర (వైకుంఠ) ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా ఐదు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయం ఎదురుగాగల గాంధీచౌక్ నుంచి 3 క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

నంగునూరు(సిద్దిపేట): నంగునూరు, కోనాయిపల్లి, పాలమాకుల వేంకటేశ్వరాలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం 5.30 పల్లకీసేవ, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు అనంతరం ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తామని చెప్పారు. పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఆదివారం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ పూజారి శేషం మధుసూదనాచారి తెలిపారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని వేంకటేశ్వర ఆలయాన్ని ముస్తాబు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 5:15గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనోత్సవం, స్వామివారికి విశేష అలంకరణ, సువర్ణ పుష్పార్చన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా జడకోలాటం కార్యక్రమం సైతం ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



కొండపాక(గజ్వేల్): ముస్తాబైన వేంకటేశ్వరస్వామి ఆలయం



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మోహినీపుర వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూలమాలలతో అలంకరణ



గజ్వేల్‌రూరల్: ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన వేంకటేశ్వరాలయం

బీమా కోరేగాం వీరుల త్యాగాలు మరువలేనివి

హుస్నాబాద్: మహారాష్ట్రలో పీష్వాలను ఎదిరించి పోరాడిన బీమా కోరేగాం అమరవీరుల త్యాగం అజరామరమైనదని దళిత, బహుజన సంఘాల నాయకులు కొనియాడారు. బీమా కోరేగాం అమరుల త్యాగదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1818 సంవత్సరంలో జరిగిన యుద్ధంలో కేవలం 500 మంది వీరులు ఎంతో వీరోచితంగా పోరాటం చేసి పీష్వాలపై సాధించిన జనవరి 1 విజయం చరిత్రలో మరచిపోరాదని గుర్తుచేశారు. మానవ హక్కులను నిర్లక్ష్యం చేస్తున్న పాలకులను తరమికొట్టే స్ఫూర్తిని ఆ వీరులు మనకు వారసత్వాన్ని అందించారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, వివిధ సంఘాల నాయకులు వడ్డెపల్లి మల్లేశం, కొయ్యడ కొమురయ్య, ముక్కెర సంపత్‌కుమార్, ఎనగందుల శంకర్, వేల్పుల రాజు, కొత్తపల్లి సత్యనారాయణ, వినోద్, కిష్టయ్య, రాజయ్యలు తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలయాల్లో భక్తుల సందడి



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



తొగుట(దుబ్బాక): కోటిలింగాల ఆలయంలో కృష్ణానందస్వామి పల్లకీసేవ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం అర్ధరాత్రి నుంచే అందరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదివార ఉదయం ప్రతీ ఇంటి ఎదుట నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ముగ్గులు వేశారు. అదే విధంగా ఉదయం నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. ఈ సంవత్సరం అన్ని శుభాలే కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

తొగుట(దుబ్బాక): మండలంలోని రాంపురం కోటిలింగాల ఆలయంలో ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ఆలయంలోని స్పటిక లింగేశ్వరస్వామికి 1100 లీటర్ల చెరుకు రసంతో అభిషేకం నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు మండలంలోని వివిధ గ్రామాల భక్తులతో పాటు హైదరాబాద్, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ వంటి పట్టణాల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సంప్రదాయ దుస్తులు ధరించి భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. పార్వతీపరమేశ్వరుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం కృష్ణానందస్వామి పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని కొండపోచమ్మ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకున్నామని ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు, దూళ్మిట్ట మండలాల పరిధిలో కొత్త సంవత్సరం వేడుకలు అంబరాన్నంటాయి. మద్దూరు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు న్యూయర్ కేక్ కట్ చేసి నృత్యాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. మహిళలు ఇళ్ల ఎదుట రంగు రంగులతో ముగ్గులు వేశారు. యువత కేరింతల మధ్య ఉత్సాహంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అదేవిధంగా కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు వివిధ ఆలయాలలో భక్తులు పూజలు చేశారు.



జగదేవ్‌పూర్(గజ్వేల్): కొండపోచమ్మ ఆలయంలో..



మద్దూరు(హుస్నాబాద్): బెక్కల్ రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి



క్రీడాకారులకు దుస్తులను అందజేస్తున్న దృశ్యం

గజ్వేల్‌రూరల్: క్రీడాపోటీల్లో సత్తా చాటిన ప్పుడే క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుందని, ఓటమితో నిరాశ చెందకుండా విజయం వైపు అడుగులు వేయాలని గజ్వేల్ మండలం రంగంపేట గ్రామ సర్పంచ్ నడిగొప్పుల నర్సమ్మ పేర్కొన్నారు. గ్రామంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులకు ఆదివారం ఎస్ఎంసీ చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు పాల్గొని తమలోని ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

సిద్దిపేటకమాన్: విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పదివేల కిలోమీటర్ల పాదయాత్రకు సంఘీభావంగా సిద్దిపేటలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించినట్లు డీఎస్పీ నాయకులు రవిబాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య స్థాపన కొరకు నిర్వహిస్తున్న పాదయాత్రకు మద్దతుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సదన్, రాజు, పరమేశ్వరి, జ్యోతి, సురేశ్, లక్ష్మణ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న సంతోష్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): నూతన సంవత్సరం సందర్భంగా జగదేవ్‌పూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు అలేటి సంతోష్‌రెడ్డి ఆదివారం రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: రాజకీయాలకు అతీతంగా వివిధ వర్గాల ప్రజలు కలిసి చర్చలు, సూచనలతో హుస్నాబాద్‌ను మంచి పట్టణంగా అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలో స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 2023 నూతన సంవత్సరానికి వెల్‌కమ్ చెప్పే గెట్ టూ గెదర్ కార్యక్రమాన్ని స్థానిక రావూస్ కాలనీలో నిర్వహించారు. కేక్‌కట్ చేశారు. అనంతరం చైర్‌పర్సన్ రజిత మాట్లాడుతూ.. హుస్నాబాద్ అస్థిత్వం, కళలు చైతన్యం కోసం పనిచేస్తున్న అన్ని వర్గాల ప్రజలు కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్ మాట్లాడుతూ.. 2023 సంవత్సరంలో ప్రజాచైతన్యం వెల్లివిరిసి మంచి అభ్యర్థుల విజయాల కోసం, నవ సమాజ నిర్మాణంలో అందరూ పాల్గొందామని కోరాడు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్లు జనగామ రత్నమాల, పెరుక భాగ్యరెడ్డి, దొడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం బండారి మనీల, వివిధ సంఘాల నాయకులు రామేశ్వర్ రెడ్డి, చిట్టి గోపాల్‌రెడ్డి, నోముల చంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, వడ్డెపల్లి మల్లేశం, చింతకింది శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గోపూజ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



పాశుర పఠనం చేస్తున్న మహిళలు

గోపూజతో సిరి సంపదలు

నంగునూరు(సిద్దిపేట): సకల దేవతలకు నిలయమైన ఆవును పూజిస్తే సిరి, సంపదలకు లోటు ఉండదని పూజారి డింగరి విష్ణుతేజాచార్యులు అన్నారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం పాలమాకులలోని వేంకటేశ్వరాలయంలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఆవు, దూడను పూలు, పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి గోప్రదక్షిణ చేశారు. తిరుప్పావై సేవలో భాగంగా 16వ పాశురం పఠించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంగ్ల నూతన సంవత్సరాది కావడంతో మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గీతామందిర దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



చిన్నకోడూరు(సిద్దిపేట): రంగనాయకసాగర్ రిజర్వాయర్ వద్ద పర్యాటకుల సందడి



చేర్యాల(సిద్దిపేట): షాలేము మందిరంలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

చిన్నకోడూరు(సిద్దిపేట): నూతన సంవత్సర వేడుకలను ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఇళ్ల ఎదుట రంగు రంగుల ముగ్గులు వేశారు. అనంతసాగర్ సరస్వతీ క్షేత్రంతో పాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2023కు స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరంలో శుభాలు కలగాలని వేడుకున్నారు. రంగనాయకసాగర్ రిజర్వాయర్‌కు పర్యాటలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గడిచిన 2022 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మిత్రులు, బంధువులు, ఆత్మీయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అర్ధరాత్రి 12 దాటిన తర్వాత కేక్‌లు కట్‌చేసి, బాణాసంచాలు కాల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అలాగే ఇళ్ల ఎదుట నూతన సంవత్సర శుభాకాంక్షలు, 2023కి స్వాగతం అని ముగ్గులు పెట్టారు. దీంతో పాటు పట్టణంలోని ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు.

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలో ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి కేక్ కట్ చేశారు. ఇంటి ఎదుట మహిళలు వివిధ రంగులతో ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

హుస్నాబాద్: పట్టణంలోని సిద్దేశ్వర గుట్టపై వెలిసిన అయ్యప్ప ఆలయంలో పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పోలోజు భానుమూర్తి, రామక పవన్‌శర్మ ఆధ్వర్యంలో దివ్య పడునెట్టాంబడి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, వెంకన్న దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్లు వాల సుప్రజ, సరోజన, కో ఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, మర్యాల రాజిరెడ్డి, గురుస్వాములు వెంకటరమణ, నరేందర్, చిత్తారి హన్మయ్య, వెల్దండి భాస్కర్, దుబాల శ్రీనివాస్, అయ్యప్ప దీక్షా స్వాములు పాల్గొన్నారు.



పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

ముత్యంరెడ్డి సేవలు చిరస్మరణీయం



మిరుదొడ్డి(దుబ్బాక): నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తొగుట(దుబ్బాక): కేక్ కట్‌చేస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాక నియోజకవర్గంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాతూరి వెంకటస్వామిగౌడ్ అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరుకు ముత్యంరెడ్డి గతంలో దొమ్మాట, ప్రస్తుతం దుబ్బాక నియోజకవర్గంలో శాసన సభ్యుడిగా, మంత్రిగా, అంచనాల కమిటీ చైర్మన్‌గా పదవులు చేపట్టి దుబ్బాకను ఉమ్మడి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపారన్నారు. కూడవెల్లి వాగుపై చెక్ డ్యామ్‌లు నిర్మించి దుబ్బాక ప్రాంత రైతు బాంధవుడిగా నిలిచాడన్నారు. పల్లె పల్లెకూ రోడ్లు, బస్సు సౌకర్యం కల్పించిన ఘనత స్వర్గీయ ముత్యం రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలుయాదవ్, నారాయణ, యాదవరెడ్డి, నాగరాజు, సురేందర్‌రెడ్డి, రాజం, అబిద్, సత్యాగౌడ్, చంద్రం, శ్రీనివాస్‌గౌడ్, రాజయ్య, ఎల్లం, ప్రకాశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): రాష్ట్ర మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జయంతిని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తుక్కాపూర్‌లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముత్యంరెడ్డి కుటుంబీకులు, ఐఎన్‌టీయూసీ దుబ్బాక అధక్షుడు బాలమల్లు, కాంగ్రెస్ మండల, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.